@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || ఆదివారం 9, మార్చి 2025 || పేజీలు: 04

# అసత్య ప్రచారాలు చేయించడం



# బీఆర్ఎస్‌కు వెన్నతో పెట్టిన విద్య



## ప్రతిపక్షాలు కోవర్టు పాలిటిక్స్ మానుకోవాలి: పాలకుర్తి కాంగ్రెస్ నాయకులు

- అసత్య ఆరోపణలను ఖండిస్తున్నాం: కాంగ్రెస్ నాయకులు
- యశస్వినీ, ఝాన్సీరెడ్డిలపై ప్రజాఆదరణ చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు
- త్వరలోనే ప్రతిపక్షాలకు ప్రజలే బుద్ధి చెబుతారు: కాంగ్రెస్ నాయకులు
- విలేకరుల సమావేశంలో ప్రతిపక్షాలపై పాలకుర్తి కాంగ్రెస్ నాయకుల ఫైర్

పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 8:

పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిలపై గుర్తు తెలియని వ్యక్తులు టీపీసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ కంప్లైంట్ చేయడం పట్ల పాలకుర్తి నియోజకవర్గ నాయకులు గట్టిగా స్పందిస్తూ శనివారం పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, నియోజ కవర్గ సీనియర్ నాయకులు తమ అభిప్రాయాలను మీడియా సమావేశంలో వ్యక్తం చేశారు. పాలకుర్తి బ్లాక్ (మిగతా 2లో..)







# రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏకం కండి

- అఖిలపక్ష భేటీలో డిప్యూటి సిఎం భట్టి పిలుపు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 8:

రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు రాబట్టడం కోసం ఎంపీలతో ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించారు. పార్లమెంట్‌లో ఏయే అంశాలు లేవనెత్తాలనే విషయాలపై చర్చించి విపులంగా బుక్‌లెట్ తయారు చేసినట్టు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో పదేళ్లు భారాస నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ఏడాదిగా తాము తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు.అయినప్పటికీ మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన సహా అనేక ప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందట్లేదన్నారు. రాష్ట్రానికి లబ్ది చేకూరేలా అవసరమైతే పార్లమెంట్ సమావేశాల్లో అ÷-జడెయిన్ మెంట్ మోషన్ ఇచ్చే అవకాశాలను ఎంపీలకు వివరించామని చెప్పారు. సమావేశానికి రాని ఎంపీలకు బుక్‌లెట్ అందిస్తామన్న భట్టి విక్రమార్క.. అవసరమైతే మరోసారి భేటీ నిర్వహించేందుకైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపిలతో పటు, ఎఐఎం ఎంపి అసదుద్దీన్ కూడా పాల్గొన్నారు.



## విషాదం

- ఎస్ఆర్ఎస్‌పి కాలువలోకి దూసుకెళ్లిన కారు
- ప్రమాదంలో తండ్రీ, కుమారుడు, కుమార్తె మృతి
- భార్యను ప్రాణాలతో కాపాడిన స్థానికులు
- వరగంల్ జిల్లాలో ఘటన

2



## మహిళా విద్యలో కొత్త ఒరవడి

- చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయానికి ప్రపంచస్థాయి గుర్తింపు లక్ష్యం
- ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫోర్డ్ స్థాయికి చాకలి ఐలమ్మ యూనివర్సిటీని తీసుకెళ్తాం
- చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయ అభివృద్ధికి శంకుస్థాపన
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2

## హామీల హడావిడి.. చేతల జాడలేదు

- కోటీశ్వరులుగా చేస్తామన్న కాంగ్రెస్.. అప్పుల ఊబిలో మహిళలు
- సంక్షేమం ముసుగులో మోసం-హామీలకు తూట్లు పొడిచిన కాంగ్రెస్
- బీఆర్ఎస్ నేత,మాజీ మంత్రి హరీశ్ రావు

2

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



- మహిళా వర్సిటికి అంతర్జాతీయ ఖ్యాతి తేవాలి
- చాకలి ఐలమ్మ వర్సిటీలో పలు పనులకు శంకుస్థాపన
- స్వయం సహాయక సంఘాల సభ్యుల వయోపరిమితి పెంపు
- 15 నుంచి 65 ఏళ్ల వరకు మహిళలకు అవకాశం
- ఇందిరాశక్తి సభలో సిఎం రేవంత్ ప్రకటన
- ఆడపిల్లలకు ప్రోత్సాహం ఉంటుదన్న సిఎం

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 8:

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్న రాజీవ్‌గాంధీ కలల్ని.. మహిళా వర్సిటీ విద్యార్థులు నిజం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో రూ.550 కోట్ల విలువైన నూతన భవన నిర్మాణాలు, చారిత్రక కట్టడాల పునరుద్ధరణ పనులకు సీఎం.. శంకుస్థాపనలు చేశారు. ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే సందర్భం వస్తుందని, అందులో మీ ప్రాతినిధ్యం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు. మహిళలకు అవకాశం ఇస్తే తమ చిత్తశుద్ధిని నిరూపించుకుని ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ యూనివర్సిటీలో చదువుకోవడం ఇక్కడి విద్యార్థుల అదృష్టమని, మీ అన్నగా ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పథకాన్ని అమలు




చేస్తున్నానన్న సీఎం రేవంత్ రెడ్డి.. స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించి వారికి పాఠశాలల నిర్వహణ బాధ్యత అప్పగించామని వివరించారు. ఆడబిడ్డలు వంటింటి కుందేళ్లు కాదని.. వారు వ్యాపారవేత్తలుగా రాణిస్తారన్న భావనతో ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. అదానీ, అంబానీలతో మహిళలు పోటీపడేలా కార్యాచరణ తీసుకుంటున్నామని తెలిపారు. అంతకుముందు విశ్వవిద్యాలయంలో దర్బార్ హాల్‌ను సీఎం సందర్శించారు. హైదరాబాద్ కోఠి ఉమెన్స్ కాలేజీకి వందేళ్ల చరిత్ర (మిగతా 2లో..)

## అసత్య ప్రచారాలు చేయించడం బిఆర్ఎస్‌కి
# వెన్నతో పెట్టిన విద్య



(మొదటి పేజీ తరువాయి..)

అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ.. కోవర్టు రాజకీయాలను మానుకోవాలి పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి తమ స్వంత ఖర్చుతో సేవలందిస్తున్న నాయకులపై అసత్య ఆరోపణలు చేయడం బాధాకరం. ఇది పూర్తిగా రాజకీయ కుట్ర అని, ప్రజలను మభ్యపెట్టేందుకు చేసే కుట్రలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉంది. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఇంచార్జ్‌కు మేమంతా అండగా ఉంటాం. పాలకుర్తి అభివృద్ధి పథంలో మేము ఐక్యంగా ముందుకెళతాం అన్నారు. తొర్రురు బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్ మాట్లాడుతూ.. ఝాన్సీ యశస్విని రెడ్డి ప్రజాసేవ కోసమే అహర్నిశలు శ్రమిస్తుంటే మా నాయకులపై తప్పుడు ఆరోపణలు చేయడం అగౌరవం. సిగ్గుచేటు నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకోవడానికి దుష్ప్రచారానికి పాల్పడటం రాజకీయం కాక మరేమిటి? ప్రజలు దీని వెనుక ఉన్న కుట్రలను అర్థం చేసుకుని, నిజమైన నాయకత్వాన్ని గౌరవించాలి.. అని హామ్య నాయక్ అన్నారు.



పాలకుర్తి మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి మాట్లాడుతూ.. పార్టీని బలోపేతం చేయడానికి శ్రమిస్తున్న ఎమ్మెల్యే , ఇంచార్జ్ లను లక్ష్యంగా చేసుకుని అసత్య ఆరోపణలు చేయడం నిందనీయమైన చర్య. పాలకుర్తి అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ కుట్రను ఖండించాలి. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి లో ఎమ్మెల్యే . పార్టీ బలోపేతంలో ఇంచార్జ్ శ్రమిస్తుంటే ఓర్వలేక అబద్ధపు ప్రచారాలను చేస్తున్నారని హెచ్చరించారు. కొడకండ్ల మండల అధ్యక్షులు సురేష్ నాయక్ మాట్లాడుతూ.. ఇది ఒక



పద్ధతి ప్రకారం కావాలని జరుగుతున్న దుష్ప్రచారం. నియోజకవర్గ అభివృద్ధి ఆగిపోవాలని చూస్తున్న కొంతమంది, తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారు. కానీ నిజం ఎప్పటికీ నిగ్గుతేలుతుందంటూ మేము ఎమ్మెల్యే అండగా ఉంటామని తెలిపారు. ఎమ్మెల్యే ఇంచార్జ్ లు, కలిసి కట్టుగా నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడుతుంటే ఓర్వలేని కొంత మంది దుష్ప్రచారం చేస్తూ ఆనందం పొందుతున్నారని వారు తెలిపారు. పెద్దవంగర మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ మాట్లాడుతూ.. మా నాయకురాళ్లు తన స్వంత ఖర్చులతో అభివృద్ధి కోసం కృషి చేస్తుంటే, వారిని నిందించడం తగదు. పాలకుర్తి అభివృద్ధి కోసం నిస్వార్థంగా పని చేస్తున్న ఎమ్మెల్యే కి మద్దతుగా ప్రజలు నిలబడుతున్నారు. కోవర్టు రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పు దోవ పాటిస్తున్నారు. మీ వ్యక్తిగత స్వార్థాలకు మా నాయకులను బదనం చెయ్యకండి. రాష్ట్రంలో మా ఎమ్మెల్యే తనదైన శైలిలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తుంటే ఆ అభివృద్ధిని పక్కదారిని పాటించాలని కొంత మంది ఇలాంటి దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని వారు హెచ్చరించారు. సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్ మాట్లాడుతూ.. తప్పుడు ఆరోపణల వెనుక ఉన్న సత్యాన్ని ప్రజలకు తెలియజేయాలి. రాజకీయంగా ఎదగలేని కొంతమంది అసత్య ఆరోపణలు చేస్తూ నాయకత్వాన్ని కించపరచాలని చూస్తున్నారు. కానీ పాలకుర్తి ప్రజలు నిజమైన నాయకత్వానికి అండగా నిలుస్తారు. ఈరోజు కూడా మా పెద్దవంగర మండలంలో స్వంత ఖర్చులతో కెనాల్ కాలువలు పూడికతీత పనులు చెపిస్తున్నారు అలాంటి నాయకులకు అండగా మేము అందరం ఉంటాం.. అని అన్నారు. సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవ రావు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ప్రజా సమస్యల పరిష్కారానికి ద్వారాలు తెరిచి నడుస్తుంటే, ఇటువంటి కుట్రలు చేయడం న్యాయమా? పార్టీ బలోపేతానికి, ప్రజా అభివృద్ధికి మా నాయకురాళ్లతో కలిసి మేము నిలబడతాం." తొర్రురు బ్లాక్ మహిళా అధ్యక్షురాలు పింగళి ఉషా మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గ మహిళల అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తున్న ఎమ్మెల్యే మీద ఇంచార్జ్ మీద ఆరోపణలు చేయడం అన్యాయం. మహిళా నాయకత్వాన్ని అణచివేయాలని చేసే ఈ కుట్రలను ఖండించాలి. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఒక తోబుట్టువుల మమ్మల్ని కాపాడుకుంటున్న మా నాయకురాళ్లను విమర్శిస్తే ఉరుకోబమని హెచ్చరిస్తున్నాం.. అని అన్నారు. నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్ మాట్లాడుతూ.. యువతగా పాలకుర్తి అభివృద్ధికి మద్దతుగా ఉంటాం. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఫిర్యాదు చేస్తే, దానిని విచారించకుండా ప్రచారం చేయడం తగదు. నిజమైన నాయకత్వానికి మేం భద్రంగా అండగా ఉంటాం. యువత ఈరోజు పాలకుర్తి నియోజకవర్గంలో ధైర్యంగా తిరుగుతున్నాం అంటే అది మా ఎమ్మెల్యే మాకిస్తున్న ధైర్యం. గతంలో యువతను ఏవిదంగా వాడుకొని వదిలేసారో గుర్తు చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి





(మొదటి పేజీ తరువాయి..)

ఉందన్నారు. ఈ వర్శిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం గొప్ప కీర్తి అన్నారు. చాకలి ఐలమ్మ మహిళా వర్శిటీలో పలు నూతన భవ నాలకు శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడిన ఆయన.. వర్శిటీ అభివృద్ధి పనులకు రూ. 500 కోట్లు కేటాయిస్తున్నామని చెప్పారు. ఈ యూనివర్శిటీ అంతర్జాతీయ యూని వర్శిటీలతో పోటీ పడాలన్నారు. ఇక్కడ చదివిన ప్రతి ఆడబిడ్డ ప్రపంచ స్థాయిలో రాణించాలన్నారు. రెండున్నరేళ్లలో వర్శిటీ నిర్మాణం పూర్తవుతుందన్నారు. వర్శిటీ నిర్మాణానికి నిధుల ఢోకా ఉండదన్నారు రేవంత్. అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తారని అన్నారు రేవంత్. రాజీవ్ గాంధీ మహిళా రిజర్వేషన్లు తీసుకొచ్చారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు సీఎం రేవంత్. మహిళలకు ఏ పాత్ర ఇచ్చినా సమర్థవంతంగా నిర్వహిస్తారని చెప్పారు. దేశం అభివృద్ధి చెందాలంటే మహిళల భాగస్వామ్యం పెరగాలన్నారు. తాము అధికారంలోకి వచ్చాక మహిళలకు బస్సుల్లో ఫ్రీ జర్నీ అవకాశం కల్పించామన్నారు. అదానీ అంబానీలతో పోటీపడేలా మహిళలను ప్రోత్సహిస్తున్నామన్నారు రేవంత్ రెడ్డి. . మహిళా రిజర్వేషన్ కోసం సోనియా గాంధీ కృషి చేశారని సీఎం తెలిపారు. రాజకీయాల్లో మహిళలు కూడా రావాలని చెప్పారు. మహిళలకు ఐఏఎస్ ఐనా.. మంత్రులు ఐనా అవకాశం వచ్చిన వాళ్ళు చిత్తశుద్ధి నిరూపించుకుని నిలబడుతున్నారన్నారు. మహిళలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ఆడ బిడ్డలు అనాపైస లేకుండా గుడికి పోయినా ఖర్చు లేకుండా చేసినట్లు తెలిపారు. 200 యూనిట్ లకు ఉచిత విద్యుత్తు, మహిళలకు పాఠశాల నిర్వహణ బాధ్యత ఇచ్చామన్నారు. మహిళలకు 10 ఎలక్ట్రిక్ బస్సులు అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు వీటన్నింటితో పాటు చదువు చాలా ముఖ్యమని బాగా చదువుకొని యూనివర్సిటీకి పేరు తీసుకురావాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు అసదుద్దీన్ ఒవైసీ, అనిల్ కుమార్ యాదవ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ఉన్నతాధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు.

### స్వయం సహాయక సంఘాల సభ్యుల వయోపరిమితి పెంపు

ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి గుడ్‌న్యూస్ చెప్పారు. స్వయం సహాయక సంఘాల సభ్యుల వయోపరిమితిని పెంచుతున్నట్లు ప్రకటించారు. 15యేళ్ల నుంచి 65 యేళ్లలోపు మహిళలందరూ స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరాలన్నారు. తెలంగాణ మహిళల అర్థికాభివృద్దే..రాష్ట్ర ఆర్థికాభివృద్ధి..ఇప్పటికే మహిళా సంఘాల్లో 65లక్షల మంది సభులున్నారు..కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తే వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీ చాలా ఈజీ అన్నారు. మహిళల ఉన్నతికి రాష్ట్రప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేస్తుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రతి జిల్లా కేంద్రానికి ఇందిరా మహిళశక్తి భవనాన్ని మంజూరు చేశామన్నారు. 1000మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేలా సోలార్ ప్లాంట్లను మహిళలకు అప్పగించామన్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. మహిళా సంఘాల ఉత్పత్తుల స్టాళ్లను సందర్శించి సభ్యులతో ముచ్చటించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వాహకులను వ్యాపారం ఎలా సాగుతుందంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజుకు రూ. 15000 వరకు వ్యాపారం జరుగుతుందని ఆర్థికంగా నిల తొక్కుకోగలుగు తున్నామని సీఎంకు చెప్పారు. ఈ సందర్భంగా లడ్డూ టేస్ట్ చూశారు రేవంత్. అనంతరం బహిరంగ సభలో మాట్లాడిన రేవంత్ మహిళల ఉన్నతికి రాష్ట్రప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేస్తుందన్నారు రేవంత్ రెడ్డి. సభలో పాల్గొన్న సీతక్క మాట్లాడుతూ.. ఇందిరా మహిళా శక్తి దేశానికి ఘనకీర్తి అన్నారు. రాష్ట్రంలోని కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్నారు. 600 ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లు చేశామన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా 115 కోట్ల మంది మహిళలు ప్రయాణించారన్నారు. 31 జిల్లాల్లో మహిళా పెట్రోల్ బంక్ లకోసం ఒప్పందం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళా సంఘాల సభ్యులకు ప్రమాదబీమా, రుణబీమా కల్పించామన్నారు. పది లక్షల ప్రమాద బీమా , రెండు లక్షల వరకు లోన్ బీమా ఇస్తున్నట్లు మంత్రి సీతక్క చెప్పారు. మహిళలకోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మహిళలు దీవించాలని కోరారు. మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుంటే.. కొంతమంది ఓర్వలేకపోతున్నారని మంత్రి సీతక్క విమర్శించారు.

## సమస్యలపై చర్చిద్దాం ఢిల్లీకి రండి

- అక్కడ అఖిలపక్షం పెడితే తేలుస్తాం
- కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంపి రఘునందన్ సవాల్

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 8:

ఎంపీల మీటింగ్ కి బీజేపీ ఒక్కటే కాదు ఏ పార్టీ హాజరు కాలేదని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. రాష్ట్ర ప్రజల హక్కుల కోసం, వాట కోసం కొట్లాడేది బీజేపీ తప్ప ఎవరు లేరన్నారు. మమ అనిపించుకునేందుకే సమావేశం నిరహించారని చెప్పారు.. ఢిల్లీ వేదికగా చర్చ చేద్దాం.. 28 అంశాల్లో ఏవేవి పెండింగ్ లో ఉన్నాయో చర్చ చేద్దాం.. ఢిల్లీలో పెట్టండి మీటింగ్ అని రఘునందన్ సవాల్ విసిరారు. అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని.. రండి ఢిల్లీకి చర్చ చేద్దాం, రేపు పార్లమెంట్ సమావేశాలు ఉన్నాయి చర్చా చేద్దామన్నారు. ఇచ్చిన హామీలపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని చెప్పారు. కేంద్రం ఏం ఇచ్చిందని చెప్పడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం వల్లే ఎమ్మెల్సీ ఓడిందని విమర్శించారు.. ఓడినా గెలిచిన ఈ ప్రభుత్వం కి వచ్చిన నష్టం ఏమి లేదని అన్నావు. మేము కష్టపడ్డాం కాబట్టి ఎమ్మెల్సీలో రెండు స్థానాల్లో గెలిచాం. ఆడలేక బీజేపీ- బీఆర్ఎస్ ఒక్కటే అని ప్రచారం చేస్తున్నారు. రెండు చోట్ల పెట్టేందుకు కాంగ్రెస్ కు అభ్యర్థులే దొరకలేదు. ఒవైసీకి దమ్మంటే 16 పార్లమెంట్ నియోజక వర్గాల అభివృద్ధితో పోటీ పడాలి. ఒవైసీ వల్లే ఓల్డ్ సిటీలో చెదలు పట్టింది. ఒవైసీ కి దమ్మంటే తన పార్లమెంట్ అభివృద్ధిపై చర్చకు రావాలి. స్టాలిన్ అరుస్తున్నారు కాబట్టి రేవంత్ రెడ్డి అరుస్తున్నారు. వచ్చే ఏడాది ఎన్నికలు ఉన్నాయి కాబట్టి స్టాలిన్ అరిస్తే ఓ లెక్కుంది. రేవంత్ రెడ్డి ఎందుకు అరుస్తున్నారు. 1977 సేన్సెస్ తీసుకొని డీలిమిటిషన్ చేయాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. రేవంత్ రెడ్డి ఢిల్లీలో లేరు, స్టేట్ లో ఉంటారో లేరో తేల్చుకోవాలి? ఎప్పుడు రేవంత్ పదవి పోతుందో తెలియదు. స్టాలిన్ ను , అయన కొడుకుని కనమనండి పిల్లల్ని ముందు..' అని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు వ్యాఖ్యానించారు.

## మీ ఆహ్వానాన్ని మన్నించలేకపోతున్నాం

- ముందస్తు కార్యక్రమాలతో అఖిలపక్షానికి రాలేం
- డిప్యూటి సిఎం భట్టికి కిషన్ రెడ్డి లేఖ

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 8:



డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ఆహ్వానంపై తెలంగాణ బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. ఎంపీల సమావేశానికి హాజరుకాకూడదని బీజేపీ నిర్ణయించింది. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టికి కిషన్ రెడ్డి లేఖ రాశారు. భట్టి పంపిన లేఖ ఆలస్యంగా అందిందని.. ఇప్పటికే నిర్ణయించుకున్న కార్యక్రమాల కారణంగా ఆల్ పార్టీ ఎంపీల సమావేశానికి హాజరుకాలేకపోతున్నట్లు లేఖలో కిషన్ రెడ్డి తెలిపారు. శనివారం) ప్రజాభవన్‌లో జరిగే అఖిలపక్ష సమావేశానికి రావాల్సిందిగా అన్ని పార్టీల ఎంపీలతో పాటు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్‌లకు స్వయంగా భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు. అయితే భట్టి పంపిన ఆహ్వానం ఆలస్యంగా అందిందని... సమావేశంపై పార్టీలో చర్చించుకునే సమయం లేదని కిషన్ రెడ్డి లేఖలో తెలిపారు. ఇప్పటికే నిర్ణయించుకున్న అధికార, అనధికార కార్యక్రమాలతో ఎంపీల సమావేశానికి హాజరుకాలేకపోతున్నామని చెప్పారు. భవిష్యత్‌లో ఇలాంటి సమావేశాలు నిర్వహించాలనుకుంటే ముందస్తు సమాచారం ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. అయితే తెలంగాణ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, బీజేపీ కట్టుబడి ఉందని.. చిత్తశుద్ధి, అంకితభావంతో తెలంగాణ అభివృద్ధికి తాము కృషి చేస్తూనే ఉంటామని లేఖలో కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా.. ఆల్ పార్టీ ఎంపీల సమావేశానికి హాజరుకాకూడదని ఇప్పటికే బీఆర్ఎస్ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.

## గుజరాత్ కాంగ్రెస్‌పై బిజెపి ప్రభావం

- సగం మంది కాంగ్రెస్ వారు బిజెపితో ములాఖత్
- రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు

గాంధీనగర్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 8:

గుజరాత్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. సగం మంది కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారంటూ సొంత పార్టీ నేతలపై విరుచుకుపడ్డారు రాహుల్ గాంధీ. కాంగ్రెస్ నేతలు బీజేపీకి బీ టీంగా పని చేస్తున్నారని ÷ర్ అయ్యారు రాహుల్ గాంధీ. బీజేపీకి బీ టీంగా పనిచేస్తున్న వాళ్ళను బయటకు పంపుతామని.. కాంగ్రెస్ లో నేతలకు కొదవలేదని అన్నారు రాహుల్. కాంగ్రెస్ నేతలు పెద్దపులి లాంటివారని.. కానీ ఎవరో వాళ్ళను గొలుసులతోబంధించారని అన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ కు 22శాతం ఓట్లు పెరిగాయని.. గుజరాత్ లో విపక్షానికి 40శాతం ఓటు బ్యాంక్ ఉందని అన్నారు. గుజరాత్ లో 30ఏళ్లుగా అధికారానికి దూరం అవ్వటానికి కార్యకర్తల దగ్గర నుంచి నాయకుల వరకు అందరి వైఫల్యమే కారణమని అన్నారు రాహుల్ గాంధీ. గుజరాత్ లో కాంగ్రెస్ అంచనాలు అందుకోలేకపోతోందని.. కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా భయంతో కానీ, సిగ్గుతో కానీ ఈ మాటలు అనడంలేదని రాహుల్ గాంధీ అన్నారు .

## మహిళా విద్యలో కొత్త ఒరవడి



హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 8:

హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ప్రపంచ స్థాయిలో విశిష్ట స్థానం పొందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. అత్యుత్తమ ప్రమాణాలతో విశ్వవిద్యాలయంలో వసతిగృహాలు, సభాభవనం, క్రీడా మైదానం వంటి సౌకర్యాలు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో 535 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన భవనాల నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అదనంగా, చారిత్రాత్మక దర్బారు హాలు పునరుద్ధరణ పనులను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "మహిళలు ఉన్నత విద్యలో రాణించాలి. విద్యలో మెరుగైన స్థాయికి చేరుకుంటేనే కుటుంబాల అభివృద్ధి సాధ్యమవుతుంది. మీరంతా జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలి" అని ఆకాంక్షించారు. ప్రస్తుతం ప్రారంభమైన నిర్మాణ పనులు అంతర్జాతీయ ప్రమాణాలతో పూర్తి కావాలని, అవసరమైతే మరింత నిధులను కేటాయించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. "రెండు నుంచి మూడు సంవత్సరాల్లో పనులు పూర్తవ్వాలి. ఈ విశ్వవిద్యాలయం ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫోర్డ్ వంటి విశ్వవిద్యాలయాలతో పోటీ పడే స్థాయికి చేరుకోవాలి" అని పేర్కొన్నారు. 1924లో కేవలం ఏడుగురు విద్యార్థులతో ప్రారంభమైన ఈ మహిళా విద్యాలయం, ఇప్పుడు దాదాపు 7,000 మంది విద్యార్థులతో విశ్వవిద్యాలయంగా ఎదగడం గర్వించదగిన విషయమని సీఎం తెలిపారు. చాకలి ఐలమ్మ గాడీలకు, జమిందార్లకు వ్యతిరేకంగా పోరాటానికి, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచారని, ఆమె పేరును విశ్వవిద్యాలయానికి పెట్టడం సంతోషకరమని అన్నారు. "ప్రజాస్వామ్యంలో చట్ట సభలకు మహిళలు అధిక సంఖ్యలో రావాలి. అందుకోసం నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి. అప్పుడు మాత్రమే తెలంగాణ అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతుంది" అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్య సలహాదారు నరేందర్ రెడ్డి, ఎంపీలు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అసదుద్దీన్ ఓవైసీ, పలువురు శాసన సభ్యులు, నగర పాలక సంస్థ అధికారి గద్వాల్ విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నత విద్యా మండలి అధ్యక్షుడు, విశ్వవిద్యాలయ ఉపకులపతి సూర్య ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# ఘోర ప్రమాదం

- ఎస్ఆర్ఎస్‌పి కాలువలోకి దూసుకెళ్లిన కారు
- ప్రమాదంలో తండ్రీ, కుమారుడు, కుమార్తె మృతి
- భార్యను ప్రాణాలతో కాపాడిన స్థానికులు
- వరగంల్ జిల్లాలో ఘటన

వరంగల్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 8:

**సంగెం మండలం తీగరాజుపల్లి వద్ద ప్రమాదవశాత్తూ కారు అదుపుతప్పి ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు కాకతీయ కెనాల్‌లో గల్లంతు కాగా.. ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. మరో మహిళను స్థానికులు అతికష్టం మీద రక్షించి ప్రాణాలు కాపాడారు. కుటుంబసభ్యులు ప్రమాదానికి గురికావడంతో బాధితురాలు గుండెలు పగిలేలా రోదిస్తున్నారు. ఈ ఘటనతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం మేచరాజుపల్లి గ్రామానికి చెందిన సోమారపు ప్రవీణ్ ఎల్ఐసీలో డెవలప్మెంట్ ఏజెంట్‌గా పని చేస్తున్నారు. బంధువుల ఇంటికి వెళ్లేందుకు కుటుంబసభ్యులతో కలిసి శనివారం ఉదయం తన కారులో బయలుదేరాడు. అనితోపాటు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. అయితే అప్పటివరకూ సాఫీగా సాగిన వారి ప్రయాణం ఒక్కసారిగా ఉలికిపాటుకు గురి చేసింది. వరంగల్ జిల్లా సంగెం మండలం తీగరాజుపల్లి వద్దకు రాగానే కారు ఒక్కసారిగా అదుపుతప్పింది. స్థానికులు చూస్తుండగానే ఎస్సారెస్పీ కెనాల్?లోకి కారు దూసుకెళ్లింది. దీంతో గమనించిన స్థానికులు వారిని కాపాడే ప్రయత్నం చేశారు. ఈ మేరకు కాలువలోకి దిగిన స్థానికులు బాధిత కుటుంబాన్ని రక్షించే ప్రయత్నం చేశారు. వరద ఉధృతి ఎక్కువగా ఉండడంతో వాహనం కొట్టుకుపోయింది. అతి కష్టం మీద ప్రవీణ్ భార్యను కాపాడగలిగారు. కాసేపటికే అక్కడికి చేరుకున్న గజఈతగాళ్లు ప్రవీణ్ కుమారుడి మృతదేహాన్ని వెలికి తీశారు. గల్లంతైన ప్రవీణ్, అతని కుమార్తె కోసం ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం గురించి తెలుసుకున్న సమీప గ్రామాల ప్రజలు పెద్దఎత్తున అక్కడికి చేరుకున్నారు. మరోవైపు ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు ప్రమాదానికి గురికావడంతో మేచరాజుపల్లిలోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి.**

జిల్లాలో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. స్వగ్రామానికి బయలుదేరిన ఓ కుటుంబాన్ని మార్గ మధ్యలోనే మృత్యువు కాటేసింది. ఈ ఘటనలో తండ్రి, కుమార్తె, కుమారుడు మృతి చెందగా, భార్య ప్రాణాలతో బయటపడింది. వివరాల్లో వెళితే.. వరంగల్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లికి చెందిన ప్రవీణ్ కుటుంబంతో సహా హనుమకొండలో ఉంటున్నారు. శనివారం స్వగ్రామానికి వెళ్లేందుకు భార్య, పిల్లలతో కలిసి కారులో బయలుదేరారు. సంగెం మండలం తీగరాజుపల్లి వద్దకు రాగానే ప్రవీణ్‌కు ఛాతీలో నొప్పి వచ్చింది. దీంతో వరంగల్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుందామని వెనుదిరిగారు. యూటర్న్ తీసుకుంటున్న క్రమంలో కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఎస్ఆర్ఎస్‌పీ కాల్వలో పడింది. కాల్వలో కొట్టుకుపోతున్న కృష్ణవేణిని స్థానికులు గమనించి రక్షించారు. సాయివర్ధన్ (2) అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రవీణ్ (34), కుమార్తె చైత్రసాయి(4) గల్లంతయ్యారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కాలువలో నీటి ప్రవాహన్నా తగ్గించి గాలింపు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది, స్థానికుల సాయంతో కారుతో పాటు గల్లంతైన ఇద్దరి మృతదేహాలను వెలికి తీశారు. ఘటనా స్థలిలో కుమారుడు సాయివర్ధన్ మృతదేహాన్ని హత్తుకుని కృష్ణవేణి రోధిస్తున్న తీరు స్థానికులను కంటతడి పెట్టించింది. సంతోషంగా స్వగ్రామానికి వెళ్తోన్న కుటుంబాన్ని రోడ్డు ప్రమాదం చిన్నాభిన్నం చేయడంతో ప్రవీణ్ స్వగ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించారు.

# ఎస్ఎల్‌బిసి టన్నెల్ లో క్యాడర్ డాగ్స్ ముగ్గురు వ్యక్తులు ఒకే ప్రదేశంలో ఉన్నట్టు నిర్ధారణ





## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మర్చి 08

శ్రీశైలం ఎడమ గట్టు నాగర్ కర్నూలు జిల్లా దోమల పెంట వద్ద ఎస్ఎల్బీసీ వద్ద సొరంగంలో చిక్కుకుపోయిన 8 మందిని రక్షించేందుకు రెస్క్యూ టీమ్ ఆపరేషన్ సహాయక చర్యలు 15వ రోజుకు చేరుకున్నాయి. జాతీయ 11 రెస్క్యూ బృందాలు నిర్విరామంగా గత 14 రోజుల నుండి కృషి చేస్తున్నప్పటికీ..ప్రమాదంలో మృతి చెందినట్లుగా భావిస్తున్న ఆ ఎనిమిది మందిని గుర్తించేందుకు జరుగుతున్న సహాయక చర్యలకు అడుగడుగునా ఆటంకాలు ఇబ్బందులు ఎదురవుతునే ఉన్నాయి. ఇప్పటివరకు 13.50 కిలోమీటర్ల దూరం వరకు వెళ్లిన రెస్క్యూ బృందాలు మిగిలిన 50 మీటర్లు ముందుకు వెళ్లాలంటే సహాయక చర్యలకు ఆటంకం కలుగుతుంది. శనివారం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సంబంధిత రెస్క్యూ బృందాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ..కేరళకు చెందిన క్యాడ్ వర్ డాగ్స్ తో ఎస్ఎల్బీసీ సొరంగ ప్రమాద స్థలం సమీపంలో 13.500 మీటర్ల అవుతల ఒకే దగ్గర ముగ్గురు వ్యక్తులు ఉన్నట్లుగా నిర్ధారించాయని మంత్రి వెల్లడించారు. సొరంగంలో సిపిఎస్ వేగంగానే వస్తుందని అయినప్పటికీ కన్వీర్ బెల్ట్ పూర్తిగా మరమ్మత్తులు జరగడంతో.. పనులు వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు.

**సహాయక చర్యల్లో 525 మంది..**

ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యల్లో శనివారం 525 మంది రెస్క్యూ బృందాలు నిమగ్నమై ఉన్నారని, రంగంలోకి కేరళ డాగ్ స్క్వాడ్ రావడంతో.. సొరంగంలో వస్తున్న దుర్వాసనను బట్టి ముగ్గురు వ్యక్తులు ఒకే ప్రదేశంలో ఉన్నట్టుగా నిర్ధారణకు వచ్చామన్నారు. అక్కడ సహాయక చర్యలు జరుగుతున్నాయన్నారు. మిగిలిన 50 మీటర్ల సొరంగంలోకి సహాయక చర్యలు జరగాలంటే కాస్త ఆచితూచి రెస్క్యూ బృందాలు అడుగులు ముందుకు వేయాల్సి ఉంటుందన్నారు. దీని కోసం అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారని మంత్రి వెల్లడించారు. ఇక్కడ జరుగుతున్న సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ జరుగుతున్న సహాయ చర్యలను పరివేక్షించారు. త్వరలోనే క్షతగాత్రులను బయటికి తీసుకు వస్తామని, దేశం వ్యాప్తంగా ఉన్నటువంటి రెస్క్యూ బృందాలను ఇక్కడికి తీసుకొచ్చి సహాయక చర్యలు కొనసాగించడం జరుగుతుందన్నారు. దాంట్లో భాగంగానే ఈరోజు కూడా టన్నెల్ మార్గం లోపటికి వెళ్లి జరుగుతున్న సహాయక చర్యలను పరిశీలించామన్నారు. మంత్రితో పాటు కలెక్టర్ బాధావత్, సంతోష్ ఎస్పీ రఘునాథ్ , ఇతర రెస్క్యూ బృందాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## తెలంగాణ పోలీస్ శాఖలో మహిళా సిబ్బందికి ప్రత్యేక స్థానం

### మహిళా సాధికారికతోనే సమాజ అబివృది

### ఎస్పి సుధీర్ రాంనాధ్ కేకన్

మహబూబాద్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చే 8

మహిళ సాధికారికతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ %ఖూా% అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అన్ని పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందితో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి,విధి నిర్వహణలో రాణించిన మహిళా పోలీస్ సిబ్బందికి అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సంధర్బంగా ఎస్పి మాట్లాడుతూ. మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, జిల్లా పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది సమర్ధవంతంగా పనిచేస్తున్నారని, పోలీసు స్టేషన్ లో రిసెప్షన్ విధులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, రైటర్ వంటి బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస వైవాహి వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మహిళా సిబ్బంది కీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళా శక్తి అనంతమైనది మాజీ ఎంపిటిసి సూర మాధవరెడ్డి

ఫోకస్ న్యూస్ ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి ) మార్చి 8



మహిళా దినత్సవం సందర్భంగా సదాశివపేట వ ం ం డ ల ం లో ని నిజాంపూర్ గ్రామంలో మాజీ ఎంపిటిసి సూర మాధవరెడ్డి ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు, ఆశ వర్కర్లకు, అంగన్వాడి ఆయలకు, ఏఎన్ఎం లకు, డ్వాక్రా గ్రూపు మహిళలకు, సీఏ లకు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి సూరా మాధవరెడ్డి మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ ఆమె శక్తియుక్తులు అపారం. ఆమె ఓ ప్రేరణ. ఓ లాలన. ఆమె లేకుంటే ఈ సృష్టి లేదు. దానికి గమ్యం, గమనం లేదు. మనిషికి జీవం, జీవితమే లేదు. ఆమే లేకుంటే అంతా శూన్యం. అందుకే ఆమెకు శతకోటి వందనాలు. అడుగుపెట్టిన ప్రతి రంగంలోనూ చరిత్ర సృష్టిస్తున్నారన్నారు. అవకాశాలు రాకపోయినా, అవమానాలు ఎదురైనా, ఎవరో వచ్చి సాయం చేస్తారని ఎదురుచూడడం లేదు. ఆకాశం, అవకాశాల్లో సగంగా అంటూ ముందం జలో దూసుకుపోతున్న స్త్రీమూర్తులెందరో. వంట గదికే ఆమెను అంకితం చేయొద్దని. వారిలోని ప్రతిభను వెలికి తీయాలన్నారు. ఈ కార్యక్రమంలో బి రమేష్, సురా సుభాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ మఠం కరుణాకర్, తలారి ప్రకాష్, ధనుంజయ్, తలారి దేవశ్యం, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్బిసి టర్నెల్ చిక్కుకున్న కార్మికులను రక్షించడానికి ప్రపంచంలోనే అత్యుత్తమ సాంకేతికత వినియోగిస్తాం

### - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 8

ఎస్.ఎల్.బి.సి. లో జరిగిన ప్రమాద సంఘటన ఒక జాతీయ విపత్తు అని సొరంగం లో చిక్కుకున్న కార్మికులను రక్షించడానికి, సహాయక చర్యలలో ప్రపంచంలోని అత్యుత్తమ సాంకేతికతను వినియోగించుకుంటు న్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం అచంపేట శాసన సభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణతో కలిసి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దోమల పెంట ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ను సందర్శించి వివిధ రంగాల నుంచి పనిచేస్తున్న రెస్క్యూ బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సొరంగంలో చిక్కుకున్న కార్మికులను గుర్తించేందుకు ఇప్పటి వరకు జరిగిన పురోభివృద్ధి పై రెస్క్యూ ఆపరేషన్ ను పర్యవేక్షణ చేస్తున్న రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్మీ కమాన్డెంట్ పరిక్షిత్ మెహ్రా మంత్రికి వివరించారు. ఎన్.జి.ఆర్. ఐ. , జియోగ్రాఫికల్ సర్వే ఆఫ్ ఇండియా, క్యాడవర్ డాగ్ బృందం, ర్యాట్ మైనర్స్, రోబోటిక్ రంగాల నిపుణులతో చర్చించి సహాయక చర్యలు వేగంగా జరగకపోవడానికి గల కారణాలు, అడ్డంకులు, వాటిని అధిగమించడానికి చేపట్టాల్సిన చర్యలపై సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివరిస్తూ.... సహాయక చర్యల్లో అవాంతరాలను అధిగమిస్తూ వేగంగా సహాయక చర్యలు కొనసాగుతాయని, సొరంగం లోపల సరిగ్గా ఆక్సిజన్ స్థాయి లేకపోవడం, నీరు అధికంగా ఊరటం, టి.బి.యం యొక్క దృఢమైన లోహ శకలాలు రాళ్లు, మట్టితో కూరుకుపోయి ఇబ్బందులు ఉన్నప్పటికీ సహాయక చర్యలు కొనసాగించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. రెస్క్యూ ఆపరేషన్ లో పనిచేసే కార్మికులు, అధికారులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. త్వరగా కార్మికులను



గుర్తించేందుకు ప్రపంచంలోని అత్యుత్తమ సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. ఎంత నిధులు ఖర్చు అయిన సరే ప్రభుత్వం భరించేందుకు సిద్ధంగా ఉందన్నారు. టి.బి.యం శకలాలు రాళ్లు, మట్టి, నీళ్లలో కూరుకుపోయి ఉండటంతో రెస్క్యూ చేసే సిబ్బందికి సైతం ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున అన్వి రోబోటిక్ నిపుణులతో సహాయక చర్యలు చేపట్టేందుకు 4 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. రోబోలను వెంటనే రంగంలోకి దింపాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలో అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న అధికారులు, నిపుణులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. తాను తిరిగి 11వ తేదీన ఇక్కడికి వస్తానని..రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం ఇక్కడికి రావడమా లేదా హైదారాబాద్ లోనే ఎస్ ఎల్ బి సి రెస్క్యూ ఆపరేషన్ లో పనిచేస్తున్న ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహంచడం జరుగుతుందన్నారు. సమీక్ష సమావేశంలో అచ్చంపేట శాసన సభ్యులు డా. వంశికృష్ణా, రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యదర్శి అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఆర్మీ డోగ్రా రెజిమెంట్ కమాండెన్ట్ పరిక్షిత్ మెహ్రా, మిలటరీ ఇంజనీర్ వికాస్ సింగ్, ఎన్.డి.ఆర్.ఎఫ్. కమాన్డెన్ట్ ప్రసన్న కుమార్, ఎస్.డి.ఆర్.ఎఫ్ కమాన్డెట్ ప్రభాకర్, సింగరేణి, రైల్వే, ఎన్.జి.ఆర్. ఐ, హైడ్రా తదితర రంగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్‌కి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలి

### - మాజీ డిప్యూటీ సర్పంచ్ సాయి రాథోడ్

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 07



కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడైన మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ కి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని పదర మండలం జ్యోతి నాయక్ తండ మాజీ డిప్యూటీ సర్పంచ్ సాయి రాథోడ్ తెలిపారు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం లంబాడి సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు స్వరాష్ట్రం కోసం అహర్నిశలు కృషిచేసి తెలంగాణ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసినటువంటి వ్యక్తికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవీ బాధ్యతలు ఇచ్చి వారి గౌరవానికి తోడ్పడాలని తెలిపారు గురువారం నిర్వహించిన విలేకరులు సమావేశంలో ఆయనే తెలిపారు లంబాడి సామాజిక వర్గంలో ఆయనను మించిన నాయకుడు మరొకరు లేరని ఆయన తెలంగాణ ఉద్యమం కోసం కృషి చేశారని అదేవిధంగా ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అహర్నిశలు కృషి చేశారని గతంలోనూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కాన్షిరామ్ గారితో కలిసి అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు ఎప్పుడు ఉద్యమాల్లో ఉండే వ్యక్తికి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఉంటే మా గిరిజనుల బతుకులు కూడా మారవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు రాములు నాయక్ గారు మూడు సంవత్సరాల ఎమ్మెల్సీ పదవీకాలం ఉండగానే పదవిని సైతం త్యాగం చేసి బిఆర్ఎస్ పార్టీలో కుటుంబ పాలనకు , వ్యతిరేకంగా పోరాటం చేసి పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరినారు అలాంటి డైనమిక్ లీడర్ అలాంటి ధైర్యవంతుడు గిరిజనులకు ఎంతైనా అవసరం అలాగే కాంగ్రెస్ పార్టీకి కూడా అవసరమని భావిస్తూ ఇలాంటి వారికి పదవిని ఇచ్చి సత్కరించాలని ప్రభుత్వానికి లంబాడీల,బంజారాల తరపున యువకులు మేధావులు మహిళలు అందరి తరపున ప్రత్యేకంగా కోరుకుంటున్నారు.



## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 8

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. శనివారం మండలంలోని రెడ్డికుంట తండ పరిధిలోని ఎస్సారెస్పీ కాలువలల్లో పేరుకు పోయిన చెత్తచెదారం, మరమ్మతుల పనులు ప్రాంభించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడారు. వరి సాగుకు ఏలాంటి నీటి సమస్య తలెత్తకుండా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సొంత ఖర్చులతో పనులు చేపిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకలు రంగు మురళి, పొడిశెట్టి సైదులు, యూత్ అధ్యక్షుడు హరికృష్ణ, రెడ్డికుంట మాజీ సర్పంచ్ జగ్గు నాయక్, బానోతు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చే 8



మహిళలు అన్ని రంగాల్లో రాణించి సమాజ నిర్మాణానికి తోడ్పాటు అందించాలని ఎంపీడీఓ వేణుమాదవ్ అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లోని జీపీ కార్యాలయాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో భాగంగా మహిళ గ్రామ సభలు నిర్వహించారు. వడ్డెకొత్తపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలను శాలువాలతో సత్కరించి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామల జీపీ కార్యదర్శులు, జీపీ సిబ్బంది, స్థానిక మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## బంజారా తాండల్లో మొదలైన హెూలీ పండుగ వేడుకలు

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 8



అచ్చంపేట నియోజకవర్గం లోని వివిధ బంజారా తండాల్లో హెూలీ పండుగ వేడుకలు ప్రారంభమయ్యాయి బంజారుల సాంప్రదాయం ప్రకారము హెూలీ పండుగ 10 నుంచి 15 రోజులపాటు నిర్వహిస్తారు. అందులో భాగంగా గ్రామంలో ఉన్న ప్రజలందరూ కలిసి గ్రామ పెద్దలతో పాటు గ్రామంలో ఉన్న గ్రామ పెద్దమనిషి నాయక్ కరోబార్ డావో మరియు గ్రామ పెద్దలు కలిసి ఒకర్ని గేరియాగాను వారి భార్యను గర్నిగాను నిర్ణయించి హెూలీ పండుగ వేడుకలను ప్రారంభిస్తారు ఏ సందర్భంగా గేర్ని మరియు గేరియా కలిసి గ్రామంలో ప్రజలు ప్రతిరోజు వారి సాంప్రదాయ నృత్యాలతో మరియు హెూలీ పండుగ పాటలతో గ్రామంలోని 10 నుంచి 15 రోజులపాటు ఆటపాటలు నిర్వహిస్తారు అదేవిధంగా హెూలీ పండుగ ముందు రోజు గ్రామంలో ఉన్నటువంటి వారందరూ వారి ఇంటి నుండి ఒక్కొక్క కట్టను తీసుకెళ్లి హెూలీ పండుగ యొక్క నిర్వహిస్తారు అదేవిధంగా హెూలీ పండుగ రోజు గ్రామస్తులందరూ కలిసి ఒకటే దగ్గర పెద్ద ఎత్తున మంటను పెట్టి దాని చుట్టూ వారి సాంప్రదాయ నృత్యాలు మరియు హెూలీ పండుగ పాటలతో నృత్యాలు చేస్తూ చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ దాని చుట్టూ ఆటలాడుతారు మరియు అదే గ్రామంలో గత సంవత్సరము హెూలీ పండుగ తర్వాత పుట్టిన మగ పిల్లలందరికీ హెూలీ సాంప్రదాయం ప్రకారం వారికి దూండు తారు అంటే హెూలీ పండుగ పూజలు నిర్వహిస్తారు. మరుసటి రోజున గ్రామ పెద్దలు అందరూ కలిసి గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి హెూలీ పండుగ ఆశీర్వాదం ఇవ్వ డం జరుగుతుంది. మరొకటి రోజున హెూలీ ఆటలు ఆడడం జరుగుతుంది. ఏ పం డుగ అనేది మూడు నుంచి ఐదు సంవత్సరాలకు ఒక్కొక్కసారిగా ఒక్కొక్క ఊర్లో నిర్వహిస్తారు.

## STఎరుకల కులం వారికి ఎమ్మెల్యే కోటాలో ఒక ఎమ్మెల్సీ ఇవ్వాలి

పోకస్ న్యూస్ ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) మార్చ్ 8

ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల పురం గోపాల్. ST జాబితాలో ఉన్న ఎరుకల కులం వారికి ఎమ్మెల్యే కోటాలో ఒక ఎమ్మెల్సీ కేటాయించాలని తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల పురం గోపాల్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఎరుకల సమాజం తరఫున విజ్ఞప్తి చేయడమైనది. తెలంగాణ రాష్ట్రంలో ST ఎరుకల సమాజం సుమారుగా 8 లక్షల జనాభా కలిగి ఉన్నాము. ప్రస్తుతము STజాబితాలో ఉన్న కొన్ని ఉపకులాలను లంబాడ. గోండు ఆదివాసి కులాలను రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ గుర్తించి రాజకీయ అవకాశాలు వివిధ హెూదాలలో కల్పించుచున్నది. ఈ జాతుల వారు ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా మరియు ఎంపీలు కొనసాగుచు. వారి వారి జాతులను అన్ని రంగాలలో అభివృద్ధి చేయుచున్నారు. ఈ ఇందిరమ్మ రాజ్యంలో %ూ ౧% ఎరుకల కులం వారు ఏ రంగంలో కూడా అభివృద్ధి చెందలేదు. మా ఎరుకల సమాజం కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి మా వంతు ప్రయత్నం చేసి యున్నాము. కానీ మా ఎరుకల సమాజానికి ఇప్పటివరకు ఎటువంటి పదవులు రాలేదు.

# అచ్చం అప్సరసే..

## వైట్ అండ్ గోల్డ్ డ్రెస్‌లో అదరగొడుతున్న సోనమ్‌కపూర్



ఈ మధ్య హీరోయిన్స్ సోషల్ మీడియలో చాలా యాక్టివ్‌గా ఉంటూ తమ అభిమానులతో ముచ్చటిస్తున్నారు. అంతే కాకుండా ఎప్పటికప్పుడు తన ఫ్యాన్స్ కు వరస ఫొటోషూట్స్‌తో మంచి కిక్కి ఇస్తున్నారు. ఈ క్రమలోనే బాలీవుడ్ బ్యూటీ సోనమ్ కపూర్ కూడా తన అందచందాలతో ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ వైట్ అండ్ గోల్డ్ డ్రెస్‌లో తన అందాలతో మతిపోగొడుతుంది. మరి వాటిపై ఓ లుక్ వేద్దాం పదండి! బాలీవుడ్ బ్యూటీ సీనియర్ స్టార్ హీరోయిన్, సోనమ్ కపూర్ గురించి, ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. 2007లో సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో వచ్చిన సావరియా అనే సినిమా ద్వారా బాలీవుడ్ వెండితెరపైకి అడుగు పెట్టింది ఈ ముద్దుగుమ్మ. అనిల్ కపూర్ కుమార్తె అయిన ఈ బ్యూటీ అనతి కాలంలోనే వరసగా సినిమాలు చేస్తూ, స్టార్ స్టేటస్ అందుకుంది. తన నటన, అందంతో మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, తన అందంతో కుర్రకారును మాయ చేస్తుంటుంది. వైట్ అండ్ గోల్డ్ డ్రెస్‌లో సోనమ్ కపూర్ అదిరిపోయిందంటూ తన ఫ్యాన్స్ నెట్టింట కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. కాగా, మీరు కూడా ఈఫొటోస్‌పై ఓ లుక్ వేయండి మరి.




## పర్సనల్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తున్న నాగచైతన్య దంపతులు

### హనీమూన్‌కు వెళ్లిన చైతన్య,శోభిత, ఫొటోలు వైరల్



'తండేల్' సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న నాగ చైతన్య ప్రస్తుతం తన పర్సనల్ లైఫ్‌ని ఎంజాయ్ చేస్తున్నాడు. పెళ్లి అయిన అనంతరం తొలిసారి తన భార్య శోభితా ధూళిపాళ్లతో కలిసి ఇంటర్ నేషనల్ ట్రిప్ యూరప్ వెకేషన్‌కు వెళ్లగా.. ఇందుకు సంబంధించిన ఫొటోలను శోభి తా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. ఇద్దరి కలిసి ఫుడ్ తింటున్న ఒక ఫొటోను పోస్ట్ చేయడంతో పాటు దీనికి 'వైబ్స్' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం వైరల వుతున్న ఈ ఫొటోను మీరు చూసేయండి. సమం తతో విడాకుల అనం తరం చైతూ శోభి తాతో ప్రేమలో పడిన విషయం తెలిసిందే. గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్న ఈ జంట డిసెంబర్ 4న హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వివాహం చేసుకున్నారు. అయితే పెళ్లి అయిన అనంతరం నాగ చైతన్య తండేల్ సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉండడంతో ట్రిప్ వెళ్లకుండా సినిమా సక్సెస్‌ను ఎంజాయ్ చేసింది ఈ జంట. ఇప్పుడు సినిమాల నుంచి విరామం తీసుకున్న చైతూ తాజాగా హనీమూన్ ట్రిప్ వెళ్లినట్లు తెలుస్తుంది. ఇటీవల తండేల్‌తో రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన చైతూ ప్రస్తుతం విరుపాక్ష దర్శకుడు కార్తీక్ వర్మ దండుతో ఒక సినిమా చేయబోతున్నాడు. మైథాలాజికల్ సైన్స్ ఫిక్షన్‌గా రాబోతున్న ఈ చిత్రం త్వరలోనే పట్టాలెక్కనుంది.

# శ్రీలీలకు ఆఫర్ల మీద ఆఫర్లు





శ్రీలీల ప్రధానంగా తెలుగు, కన్నడ సినిమాల్లో హీరోయిన్ గా నటిస్తుంది. ఆమె 2017లో చైల్డ్ ఆర్టిస్ట్‌గా తన కెరీర్‌ను ప్రారంభించింది. 2019 కన్నడ కిస్‌తో పాటు తెలుగులో పెళ్లి సందడి, ధమాకా వంటి చిత్రాలతో మంచి పేరు తెచ్చుకుంది. తెలుగు ఉత్తమ నటిగా అవార్డును గెలుచుకుంది ఈ బ్యూటీ. తర్వాత తెలుగు వరుస సినిమాలు చేస్తు బిజీగా ఉన్న ఈ వయ్యారి గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం రండి.. 14 జూన్ 2001న డెట్రాయిట్ లోని మిచిగాన్ లో ఒక తెలుగు కుటుంబంలో జన్మించింది శ్రీలీల. బెంగుళూరులో పెరిగింది. ఆమె తల్లి స్వర్ణలత బెంగళూరులో గైనకాలజిస్ట్. స్వర్ణలత పారిశ్రామికవేత్త సూరపనేని శుభాకరరావుతో విడిపోయిన తర్వాత స్వర్ణలతకు లీల జన్మించింది. తన చిన్నతనంలోనే 5 ఏళ్ల వయసులో భరతనాట్యంలో శిక్షణ ప్రారంభించింది. ఆమె డాక్టర్ కావాలని కోరికతో 2022లో ఆమె చివరి పూర్తి చేసింది ఈ వయ్యారి. 2017లో చిత్రాంగద అనే తెలుగు హారర్ సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ సినిమలో ప్రధాన పాత్రలో కనిపించిన సింధు తోలాని చిన్నప్పటి పాత్రలో నటించింది . తర్వాత కిస్ అనే కన్నడ చిత్రంతో తొలిసారి కథానాయకిగా కనిపించింది. 2021లో పెళ్లి సందడి సినిమాతో కథానాయకిగా తెలుగు చలనచిత్ర అరంగేట్రం చేసింది. ఇందులో ఈమె నటనకి సైమా వైదికపై మోస్ట్ ప్రామిసింగ్ న్యూకమర్ అవార్డు అందుకుంది. తర్వాత ధమాకా చిత్రంలో హీరోయిన్ గా నటించి బ్లాక్ బ్లాక్ బస్టర్ అందుకుంది. దీనికి సైమా ద్వారా ఉత్తమ నటి అవార్డు అందుకుంది. తర్వాత వరుస సినిమాలు చేసింది. 2023లో స్కంద, భగవంత్ కేసరి, ఆదికేశవ, ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్, వంటి సినిమాల్లో నటించగా భగవంత్ కేసరి మాత్రమే ఆకట్టుకుంది. 2024లో గుంటూరు కారంలో నటించిన అది ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. అదే ఏడాది పుష్పా 2లో స్పెషల్ సాంగ్ చేసి అలరించింది. ప్రస్తుతం నితిన్ సరసన రాబిన్?హుడ్, రవితేజకి జోడిగా మాస్ జాతర, పవన్ కళ్యాణ్ పక్కన ఉస్తాద్ భగత్ ?సింగ్ చిత్రాల్లో నటిస్తుంది. అలాగే తమిళంలో శివ కార్తికేయన్ హీరోగా వస్తున్న పరాశక్తిలో కథానాయికగా నటిస్తుంది. వీటితో పాటు హిందీలో ఓ సినిమాకి సైన్ చేసింది.

## 'దిల్‌రుబాకు మాజీ ప్రేయసితో వెళ్లకండి'

'క' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న నటుడు కిరణ్ అబ్బవరం మరో క్రేజీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'దిల్ రుబా'. ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. మార్చి 14, 2025న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా విడుదలకు వారం కూడా లేకపోవడంతో తాజాగా చిత్రబృందం ట్రైలర్ వేడుకను నిర్వహించింది. ఈ వేడుకలో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ.. దిల్ రూబా సినిమాకి వీలైతే మీ లవర్‌తో, కొద్దిగా కష్టంగా ఉంటుంది కానీ మీ ఎక్స్‌తో సినిమాకి వెళ్ళండి. బయటికి వచ్చేటప్పుడు మీరు మీ లవర్, మీ ఎక్స్ ముగ్గురూ చాలా హ్యాపీగా ఫ్రెండ్‌షిప్‌తో బయటికి వస్తారు. ఎక్స్ మీద మనకు ప్రేమ పోవచ్చు కానీ ఫ్రెండ్‌షిప్ అలానే ఉంటుంది. అందుకే ఈ సినిమాను వారితో కలిసి చూడండి అంటూ" చెప్పుకోచ్చాడు.

# కంఫర్ట్ లేదన్నా.. ఫొటోలు తీస్తారా?

జర్నలిస్టులపై రుక్సార్ ధిల్లాన్ ఆగ్రహం



టాలీవుడ్ యువ నటి రుక్సార్ ధిల్లాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. కన్నడ చిత్రం "రన్ ఆంటోని"తో సినీ రంగంలోకి అడుగుపెట్టిన ఈ భామ.. తెలుగులో 'ఆకతాయి' సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ సినిమా బ్రేక్ ఇవ్వకపోగా.. నాని నటించిన 'కృష్ణార్జున యుద్ధం' సినిమాలో హీరోయిన్‌గా నటించి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించడమే కాకుండా, ఆమె నటనకు విమర్శకుల నుండి సానుకూల స్పందనలు లభించాయి. అనంతరం 'ఏబీసీడీ', 'అశోక వనంలో అర్జున కళ్యాణం' సినిమాల్లో నటించి ప్రేక్షకులను అలరించింది ఈ భామ. అయితే రుక్సార్ ధిల్లాన్ నటిస్తున్న తాజా చిత్రం దిల్ రూబా. రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాలో కిరణ్ అబ్బవరం కథానాయకుడిగా నటిస్తుండగా.. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా ట్రైలర్ లాంఛ్ వేడుకను నిర్వహించారు మేకర్స్. అయితే ఈ చెప్పినా కూడా ఫొటోలు తీస్తారా? అంటూ జర్నలిస్టలను ప్రశ్నించింది. ప్రేమతో కూడా చెప్పాను ఫొటోలు తీయవద్దు నేను కంఫర్ట్‌గా లేనని అయిన కూడా వినట్లేదు. నేను పేర్లు చెప్పలేను కానీ ఇంకోసారి ఇలా చేయకండంటూ" రుక్సార్ చెప్పుకోచ్చింది.